# కేంద్రపాలిత ప్రాంతాలు .. కార్యనిర్వహణాధికారాలు

**భారత రాజ్యాంగంలోని 8వ భాగంలో ప్రకరణ 239, 239ఎ, 239ఎఎల నుంచి 241 వరకు గల మొత్తం 5 ప్రకరణలు కేంద్రపాలిత ప్రాంతాల నిర్మాణం అధికార విధులను గురించి వివరిస్తాయి.**




- 1956కు పూర్వం దేశంలోని రాష్ట్రాలు పార్ట్-ఎ, పార్ట్-బి, పార్ట్-సి, పార్ట్-డిగా విభజించి ఉండేవి. పార్ట్-ఎలో 9 రాష్ట్రాలు, పార్ట్-బిలో 9 రాష్ట్రాలు, పార్ట్-సిలో 10 రాష్ట్రాలు, పార్ట్-డిలో అండమాన్ నికోబార్ దీవులు.
- 7వ రాజ్యాంగ సవరణ చట్టం, రాష్ట్రాల పునర్ వ్యవస్థీకరణ చట్టం 1956 ద్వారా ఈ పార్ట్‌లను తొలగించి రాష్ట్రాలను పునర్‌వ్యవస్థీకరించారు. పార్ట్ డిలోని 10 రాష్ట్రాల్లో 5 రాష్ట్రాలను వేరు చేసి పార్ట్-డి లోని అండమాన్ నికోబార్ దీవులను వీటికి కలిపి మొత్తం 6 కేంద్రపాలిత ప్రాంతాలుగా ఏర్పాటు చేశారు. అవి 1) ఢిల్లీ 2) హిమాచల్‌ప్రదేశ్ 3) మణిపూర్ 4) త్రిపుర 5) లక్షదీవులు, మినికాయ్, అమిన్ దీవులు 6) అండమాన్ నికోబార్ దీవులు.
- దాద్రానగర్ హవేలి 1954 వరకు పోర్చుగీసు ఆధీనంలో ఉండేది. 1954లో వారు దీవిని వదిలి వెళ్లిపోయారు. 1961 వరకు ఆ ప్రాంతంలోని ప్రజలు ఎన్నుకున్న పాలకుడి ద్వారా పరిపాలన సాగించారు. 10వ రాజ్యాంగ సవరణ చట్టం 1961 ద్వారా దాద్రానగర్ హవేలి కేంద్ర పాలిత ప్రాంతంగా ఏర్పాటు చేశారు.
- గోవా, డామన్ డయ్యూలను 1961లో భారత ప్రభుత్వం పోలీసు చర్య ద్వారా పోర్చుగీసు వారి నుంచి విడుదల చేసింది. 12వ రాజ్యాంగ సవరణ చట్టం (1961) ద్వారా వీటిని కేంద్ర పాలిత ప్రాంతాలుగా ఏర్పాటు చేశారు.
- పాండిచ్చేరిని 1954లో స్నేహపూర్వక ఒడంబడిక ద్వారా ఫ్రెంచి వారి నుంచి భారతదేశం పొందింది.
- పాండిచ్చేరి కింద కరైకల్, మహే, యానాం ప్రాంతాలు ఉన్నాయి. 1962 వరకు ఇది భారతదేశం ఆర్జించిన ప్రాంతం (పొందిన ప్రాంతం)గా పాలించారు. 14వ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా ఇది కేంద్రపాలిత ప్రాంతంగా ఏర్పాటయ్యింది.
- చండీగఢ్ 1966లో కేంద్రపాలిత ప్రాంతంగా ఏర్పాటు చేశారు.
- 27వ రాజ్యాంగ సవరణ చట్టం 1971 ప్రకారం 1972లో ఈశాన్య సరిహద్దు ఏజెన్సీ (ఎన్ఈఎఫ్ఏ)గా వ్యవహరిస్తున్న అరుణాచల్ ప్రదేశ్ కేంద్రపాలిత ప్రాంతంగా ఏర్పాటైంది.
- 27వ రాజ్యాంగ సవరణ చట్టం ప్రకారం మిజోరంను కేంద్రపాలిత ప్రాంతంగా ఏర్పాటు చేశారు.
- 1971లో హిమాచల్‌ప్రదేశ్‌ను రాష్ట్రంగా మార్పు చేశారు.
- 1972లో మణిపూర్, త్రిపుర రాష్ట్రాలుగా మార్చారు.
- 1987లో మిజోరం, అరుణాచల్‌ప్రదేశ్, గోవాలకు రాష్ట్రాల హోదా కల్పించారు.
- 2019లో జమ్మూకశ్మీర్ రాష్ట్రాన్ని జమ్మూ కశ్మీర్, లడఖ్ అనే రెండు కేంద్రపాలిత ప్రాంతాలుగా పునర్‌వ్యవస్థీకరించారు.
- 2020లో డామన్, డయ్యూను, దాద్రానగర్ హవేలీని కలిపారు. ఇప్పుడు దాద్రాగనర్ హవేలీ డామన్ డయ్యూ అని పిలుస్తారు.
- లక్కదీవులు, మినికాయ్ దీవులు, అమిన్‌దీవి ద్వీపాల (నామమార్పిడి) చట్టం -1973 ప్రకారం వీటి పేరును లక్షద్వీప్‌గా మార్పు చేశారు
- పాండిచ్చేరి చట్టం 2006 ప్రకారం 2006 అక్టోబర్ 1 నుంచి పుదుచ్చేరిగా పేరు మార్చారు.
- ఏవైనా రెండు ప్రాంతాలను కలిపినప్పుడు లేదా విభజించినప్పుడు మొదటి షెడ్యూల్‌ను, ప్రజా ప్రాతినిధ్య చట్టాన్ని కూడా సవరిస్తారు.

### కేంద్రపాలిత ప్రాంతాల ఏర్పాటుకు కారణాలు

- దేశంలో ప్రస్తుతం ఉన్న 7 కేంద్రపాలి ప్రాంతాల ఏర్పాటుకు ప్రత్యేక కారణాలున్నాయి. అవి చారిత్రక, రాజకీయ, పరిపాలన, భాష, సంస్కృతి, వ్యూహాత్మక రక్షణ మొదలైన అంశాలు.
- చండీగఢ్‌ను రాజకీయ పరిపాలన కారణాల వల్ల ఏర్పాటు చేశారు. దాద్రానగర్ హవేలి, డామన్ అండ్ డయ్యూలను సాంస్కృతిక పరమైన వైవిధ్యాల కారణంగా ఏర్పాటు చేశారు.
- ఢిల్లీని చారిత్రక, రాజకీయ కారణాల వల్ల దేశ రాజధాని ప్రాంతం కావడం వల్ల కేంద్రపాలిత ప్రాంతంగా ఏర్పాటు చేశారు.
- రక్షణ, వ్యూహాత్మక ప్రాముఖ్యత దృష్ట్యా అండమాన్ నికోబార్, లక్షదీవులను ఏర్పాటు చేశారు. పుదుచ్చేరి కేంద్రపాలిత ప్రాంతంగానే ఉండిపోవడానికి కారణం ఇండో ఫ్రెంచి ఒప్పందం (1954) ద్వారా న్యాయపరమైన షరతులు ఉండటం.

### కేంద్రపాలిత ప్రాంతాల పరిపాలన 239

- 239(1) ప్రకారం సాధారణంగా కేంద్రపాలిత ప్రాంతాలన్నీ రాష్ట్రపతి చేత పరిపాలించబడతాయి. ప్రతి కేంద్రపాలిత ప్రాంతానికి రాష్ట్రపతి ఒక పరిపాలకుడిని నియమించి అతని ద్వారా పరిపాలన సాగిస్తాడు. అయితే పార్లమెంటు ప్రత్యేకంగా ఒక శాసనం చేస్తే పార్లమెంటు చేసిన శాసనమే చెల్లుతుంది.
- 239(2) ప్రకారం ఒక రాష్ట్ర గవర్నర్‌ను ఆ రాష్ట్రానికి పక్కనే ఉన్న కేంద్రపాలిత ప్రాంతానికి పరిపాలకునిగా నియమించవచ్చు. అంటే ఆ కేంద్రపాలిత ప్రాంతానికి గవర్నర్ కేంద్ర ప్రభుత్వ ప్రతినిధి. ఈ విధంగా గవర్నర్ రాష్ట్ర మంత్రి మండలితో సంబంధం లేకుండానే కేంద్రపాలిత ప్రాంతంలో స్వతంత్రంగా పరిపాలిస్తారు.
- కేంద్రపాలిత ప్రాంతాలు కేంద్రప్రభుత్వం నేరుగా పరిపాలిస్తుంది.

### కేంద్రపాలిత ప్రాంతాల కార్యనిర్వహణాధికారి రాష్ట్రపతి.

- ప్రకరణ 239ఎ పుదుచ్చేరి కేంద్రపాలిత ప్రాంత శాసనసభ, మంత్రిమండలి గురించి తెలియజేస్తుంది
- ఈ ప్రకరణను 14వ రాజ్యాంగ సవరణ (1962) ద్వారా చేర్చారు. ఈ ప్రకరణ కేవలం పుదుచ్చేరి గురించి మాత్రమే తెలుపుతుంది.
- 239 ఎ(1) ప్రకారం పుదుచ్చేరి కేంద్రపాలిత ప్రాంతానికి చట్టసభను లేదా మంత్రిమండలిని ఏర్పాటు చేస్తూ పార్లమెంటు చట్టం చేయవచ్చు. దీనికనుగుణంగా పార్లమెంటు ఏదైనా చట్టం చేస్తే అది రాజ్యాంగ సవరణగా పరిగణించరు.
- 239ఎ(1)(ఎ) ప్రకారం చట్టసభలోని సభ్యులను ప్రజలు ఎన్నుకోవచ్చు. లేదా సభ్యులు నామినేట్ చేయబడవచ్చు. లేదా కొంతమంది ఎన్నికయ్యి, కొంతమంది నామినేట్ కావచ్చు.
- 239ఎ(1)(బి) ప్రకారం మంత్రిమండలిని కూడా ఏర్పాటు చేయవచ్చు.
- అయితే శాసనసభ, మంత్రిమండలి నిర్మాణం అధికారాల గురించి పార్లమెంటు ఒక శాసనం చేయాల్సి ఉంటుంది.
- ప్రస్తుతం పుదుచ్చేరి శాసనసభ్యులందరిని ప్రత్యక్ష ఎన్నిక ద్వారా వయోజన ఓటర్లు ఎన్నుకుంటారు.
- కేంద్రపాలిత ప్రాంతమైన పుదుచ్చేరికి 1963 నుంచి శాసనసభ హోదా కల్పించారు.
- 2016 శాసనసభ ఎన్నికల తర్వాత ముఖ్యమంత్రితోపాటు ఐదుగురు సభ్యులు మంత్రులుగా ప్రమాణం చేశారు. మొత్తం స్థానాలు 30.
- పుదుచ్చేరి శాసనసభకు 2018లో కేంద్రం ముగ్గురు సభ్యుల్ని నామినేట్ చేసింది.
- 2001లో పాండిచ్చేరిని పుదుచ్చేరిగా పిలవడానికి వీలుగా సవరించారు.
- సవరణ 239ఎఎ కేంద్రపాలిత ప్రాంతమైన ఢిల్లీకి ప్రత్యేక ప్రతిపత్తిని తెలియజేస్తుంది.
- 239 ఎఎ(1) ప్రకారం 69వ రాజ్యాంగ సవరణ 1991 అమల్లోకి వచ్చినప్పటికి నుంచి ఢిల్లీ కేంద్రపాలిత ప్రాంతం ఢిల్లీ జాతీయ రాజధానిగా పిలవబడుతుంది.
- కార్యనిర్వాహకుడిని లెఫ్టినెంట్ గవర్నర్ అంటారు.
- 69వ రాజ్యాంగ సవరణ 1991 అమల్లోకి వచ్చిన తేదీ 1992, ఫిబ్రవరి 1.
- 239ఎఎ(2)(ఎ) ప్రకారం ఢిల్లీకి ఒక శాసనసభ ఉంటుంది. శాసనసభ సభ్యులంతా ప్రాదేశిక నియోజక వర్గాల నుంచి ప్రత్యక్ష ఎన్నిక పద్ధతి ద్వారా ఎన్నుకోబడతారు.
- 239ఎఎ(2)(బి) ప్రకారం శాసనసభ స్థానాల సంఖ్య షెడ్యూల్డ్ కులాలకు రిజర్వు చేయవలసిన సీట్ల సంఖ్య నియోజక వర్గాల విభజన, శాసనసభ కార్యకలాపాల నిర్వహణ మొదలైన అంశాలు పార్లమెంట్ శాసనం ద్వారా నియంత్రిస్తారు.
- 239ఎఎ(3)(సి) ప్రకారం రాష్ట్ర శాసనసభల విషయంలో వర్తించే ప్రకరణలు 324, 325, 326, 327, 329లోని నిబంధనలు అన్నీ ఢిల్లీ శాసనసభకు, శాసనసభ సభ్యులకు వర్తిస్తాయి.
- 239ఎఎ(3)(ఎ) ప్రకారం రాజ్యాంగ పరిధికి లోబడి, రాష్ట్ర జాబితాలోని అంశాలపై శాసనాలను చేసే అధికారం ఢిల్లీ అసెంబ్లీకి ఉంది. అదే విధంగా ఉమ్మడి జాబితాలోని అంశాలపై కూడా శాసనాలను చేయవచ్చు. కానీ రాష్ట్ర జాబితాలోని 1, 2, 18 అంశాలకు సంబంధించి, ఆ అంశాలను ప్రభావితం చేసే 64, 65, 66 అంశాలకు సంబంధించి శాసనాలను చేసే అధికారం మాత్రం శాసనసభకు ఉండదు.
- 239 ఎఎ(3)(బి) ప్రకారం కేంద్రపాలిత ప్రాంతాలకు సంబంధించి పై ప్రకరణలో ఏ అంశాలను పేర్కొన్నప్పటికీ అంతిమ అధికారం మాత్రం పార్లమెంటుకు ఉంటుంది.
- 239(3)(సి) ప్రకారం శాసనసభ ఆమోదించిన ఏదైనా శాసనం పార్లమెంటుచే రూపొందించబడిన శాసనానికి భిన్నంగా ఉంటే పార్లమెంట్ శాసనమే చెల్లుబాటు అవుతుంది. పార్లమెంటు శాసనానికి భిన్నంగా ఉన్నంత మేరకు శాసనసభ ఆమోదించిన శాసనం చెల్లదు.
- ఒక వేళ శాసనసభ ఆమోదించిన ఏదైనా శాసనం రాష్ట్రపతికి పంపినపుడు రాష్ట్రపతి ఆమోద ముద్ర లభించినట్లయితే ఆ శాసనం చెల్లుబాటు అవుతుంది. అయినప్పటికీ రాష్ట్ర శాసనసభనే ఆమోదించిన ఏదైనా శాసనాన్ని సవరించే లేదా రద్దు చేసే అధికారం పార్లమెంటుకు ఉంటుంది.
- 239ఎఎ(4) ప్రకారం శాసన సభ్యుల సంఖ్యలో 10 శాతం మించకుండా మంత్రిమండలిని ఏర్పాటు చేయాలి. అంటే ముఖ్యమంత్రి, ఆరుగురు మంత్రులుండాలి. మంత్రిమండలికి ముఖ్యమంత్రి నాయకుడు. శాసనసభ పరిధిలోని అంశాలపై లెఫ్టినెంట్ గవర్నర్‌కు సలహాలు ఇవ్వడం ముఖ్యమంత్రి బాధ్యత.
- ఏదైనా విషయంలో మంత్రిమండలికి, లెఫ్టినెంట్ గవర్నర్‌కు మధ్య అభిప్రాయభేదం వస్తే గవర్నర్ ఆ విషయాన్ని రాష్ట్రపతికి తెలియజేసి రాష్ట్రపతి ఆదేశం ప్రకారం నడుచుకోవాలి. రాష్ట్రపతి ఆదేశం అందేలోగా ఏవైనా తక్షణ చర్యలు తీసుకోవలసిన అవసరం ఉందని భావిస్తే ఆ చర్యలు తీసుకునే అధికారం లెఫ్టినెంట్ గవర్నర్‌కు ఉంటుంది.
- 239ఎఎ(5) ప్రకారం ముఖ్యమంత్రిని రాష్ట్రపతి నియమిస్తారు. ముఖ్యమంత్రి సలహా మేరకు ఇతర మంత్రులను కూడా రాష్ట్రపతి నియమిస్తారు. రాష్ట్రపతి ఇష్టం మేరకు మంత్రులు తమ పదవుల్లో కొనసాగుతారు.
- 239ఎఎ(6) ప్రకారం మంత్రిమండలి సభ్యులంతా శాసనసభకు సమష్టిగా బాధ్యత వహించాలి.
- 239ఎఎ(7)(ఎ) ప్రకారం పైన పేర్కొన్నఅంశాలకు సంబంధించి ఉపయోగకరమైన శాసనాలను రూపొందించే అధికారం పార్లమెంటుకు ఉంటుంది.
- 239ఎఎ(7)(బి) ప్రకారం (7)(ఎ) కింద పార్లమెంటు ఆమోదించే శాసనం రాజ్యాంగ పరంగా పరిగణించరు
- ప్రకరణ 239ఎఎ, 239ఎబి లను 69వ రాజ్యాంగ సవరణ (1991) ద్వారా చేర్చారు. అయితే క్లాజు 7ను 70వ రాజ్యాంగ సవరణ (1992) ద్వారా సవరించారు.
- 239 ఎబి(ఎ) ప్రకారం ఢిల్లీలో ప్రకరణ 239ఎఎలోని నిబంధనల ప్రకారం లేదా 239 ఎఎ ద్వారా ఏర్పాటుచేసిన చట్టం ప్రకారం పరిపాలన కొనసాగించలేని పరిస్థితి తలెత్తిందని లెఫ్టినెంట్ గవర్నర్ భావించినపుడు ఆ మేరకు లెఫ్టినెంట్ గవర్నర్ ఒక నివేదికను రాష్ట్రపతికి పంపవచ్చు.
- ఈ నివేదికతో రాష్ట్రపతి సంతృప్తి చెందినట్లయితే ప్రకరణ 239 ఎఎ పేర్కొన్న నిబంధనలు లేదా ఆ ప్రకరణ కింద చేసిన శాసనాలను సస్పెండ్ చేయవచ్చు. అటువంటి సందర్భంలో రాష్ట్రపతి ఏవైనా షరతులు విధించవచ్చు.
- 239 ఎబి(బి) ప్రకారం జాతీయ రాజధాని ప్రాంత సక్రమ పరిపాలనకు 239ఎఎ ప్రకరణలోని ఏవైనా నిబంధనలకు లేదా ఆ ప్రకరణ కింద చేసిన ఏదైనా శాసనాన్ని పూర్తిగా గాని పాక్షికంగా గాని కొంత కాలం సస్పెండ్ చేయవచ్చు. ఇంకా ఏవైనా షరతులు విధించవచ్చు. జాతీయ రాజధాని భూభాగాన్ని పరిపాలించడానికి అవసరమైన ఉపయోగకరమైన చర్యలను రాష్ట్రపతి చేపట్టవచ్చు.

**శ్రీతేజ పబ్లికేషన్స్ సౌజన్యంతో..**

## విద్య, ఉద్యోగ సమాచారం

### టీహెచ్ఎస్‌టీఐలో...

**ఫరిదాబాద్‌లోని ట్రాన్స్‌లేషన్ హెల్త్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఇన్‌స్టిట్యూట్ (టీహెచ్ఎస్‌టీఐ)లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- **మొత్తం ఖాళీలు:** 2
- **పోస్టులు:** జూనియర్ రీసెర్చ్ సైంటిస్ట్, మేనేజ్‌మెంట్ అసిస్టెంట్
- **అర్హతలు,** ఎంపిక తదితరాలు వెబ్‌సైట్‌లో చూడవచ్చు
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** మే 15
- **వెబ్‌సైట్:** https://thsti.res.in

### ఐఏఆర్ఐలో...

**న్యూఢిల్లీలోని ఐకార్-ఇండియన్ అగ్రికల్చరల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్‌లో కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- **మొత్తం ఖాళీలు:** 15
- **పోస్టులు:** రీసెర్చ్ అసోసియేట్, సీనియర్ రీసెర్చ్ ఫెలో, యంగ్ ప్రొఫెషనల్
- **అర్హతలు:** సంబంధిత విభాగంలో డిగ్రీ, పీజీ, పీహెచ్‌డీ ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.
- **దరఖాస్తు:** ఈ-మెయిల్ ద్వారా
- **చివరితేదీ:** మే 12
- **వెబ్‌సైట్:** https://iari.res.in

### ఎంటెక్ ప్రోగ్రామ్

**యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ ఎంటెక్ కోర్సులో ప్రవేశానికి ప్రకటన విడుదలైంది.**

- **ప్రోగ్రామ్:** ఎంటెక్ (ఫుల్‌టైం)
- **కోర్సు కాలవ్యవధి:** రెండేండ్లు
- **విభాగాలు:** బయోఇన్ఫర్మాటిక్స్, మాన్యు ఫ్యాక్చరింగ్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ తదితరాలు
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** మే 10
- **వెబ్‌సైట్:** http://acad.uohyd.ac.in

### ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్

పోటీ పరీక్షల ప్రత్యేకం

- కరెంట్ అఫైర్స్, తెలంగాణ ఉద్యమం కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

# భారత్‌లో అతి పెద్ద మంచినీటి సరస్సు?




1. భారతదేశం ఏ అర్ధగోళంలో ఉంది?
   ఎ) తూర్పు అర్ధభాగం
   బి) పశ్చిమార్ధభాగం
   సి) ఉత్తరార్ధగోళం
   డి) దక్షిణార్ధగోళం
2. భారత్‌లో మొదట సూర్యోదయం పొందే రాష్ట్రం?
   ఎ) గుజరాత్
   బి) అరుణాచల్ ప్రదేశ్
   సి) నాగాలాండ్ డి) సిక్కిం
3. ప్రస్తుతం భారత్‌లో రాష్ట్రాలు కేంద్రపాలిత ప్రాంతాలు?
   ఎ) 28 రాష్ట్రాలు, 9 కేంద్రపాలిత ప్రాంతాలు
   బి) 28 రాష్ట్రాలు, 8 కేంద్రపాలిత ప్రాంతాలు
   సి) 29 రాష్ట్రాలు, 9 కేంద్రపాలిత ప్రాంతాలు
   డి) 27 రాష్ట్రాలు, 7 కేంద్రపాలిత ప్రాంతాలు
4. భారతదేశం పొడవు, వెడల్పు (కి.మీ. ఆధారంగా) ఎంత?
   ఎ) 3,214 కి.మీ. 2,933 కి.మీ.
   బి) 3,224 కి.మీ. 2,933 కి.మీ
   సి) 3,234 కి.మీ. 2,911 కి.మీ
   డి) 3,244 కి.మీ. 2,901 కి.మీ
5. భారత్‌ను రెండు అర్ధభాగాలు చేసేది?
   ఎ) కర్కటరేఖ బి) నర్మదానది
   సి) వింధ్యసాత్పురా
   డి) పైవన్నీ
6. భారతదేశపు దక్షిణాన చిట్టచివరి భూభాగం?
   ఎ) ఇందిరాపాయింట్
   బి) పిగ్మాలియన్ పాయింట్
   సి) కన్యాకుమారి
   డి) గ్రేట్ నికోబార్ దీవి
7. భారతదేశం మొత్తం తీరరేఖ పొడవు?
   ఎ) 5,552.6 కి.మీ.
   బి) 7,516.6 కి.మీ.
   సి) 6,100 కి.మీ.
   డి) 7,516. కి.మీ.
8. భారత్‌లో అతి పెద్ద కేంద్రపాలిత ప్రాంతం?
   ఎ) అండమాన్ నికోబార్ దీవులు
   బి) జమ్మూకశ్మీర్
   సి) లడఖ్ డి) రాజస్థాన్
9. భారతదేశం మొత్తం భూసరిహద్దు పొడవు?
   ఎ) 15,200 కి.మీ.
   బి) 15,200 మీటర్లు
   సి) 15,200 మిలియన్ కి.మీ.
   డి) 15,200 మిలియన్ మీటర్లు
10. ప్రపంచంలో అతిపెద్ద ద్వీపకల్పం?
    ఎ) భారతదేశం బి) సౌదీ అరేబియా
    సి) నార్వే డి) స్వీడన్
11. ప్రపంచంలో తక్కువ జనాభా విస్తీర్ణం గలది?
    ఎ) మొనాకో బి) నౌరా
    సి) వాటికన్ సిటీ డి) లండన్
12. జతపరచండి.
    1) చిల్కా సరస్సు ఎ) ఒడిశా
    2) లూనార్ సరస్సు బి) ఉత్తరాఖండ్
    3) కొల్లేరు సరస్సు సి) మహారాష్ట్ర
    4) వైని సరస్సు డి) ఆంధ్రప్రదేశ్
    ఎ) 1-ఎ, 2-సి, 3-డి, 4-బి
    బి) 1-ఎ, 2-సి, 3-బి, 4-డి
    సి) 1-ఎ, 2-బి, 3-సి, 4-డి
    డి) 1-ఎ, 2-డి, 3-బి, 4-సి
13. కింది వాటిలో భారత్‌తో భూ సరిహద్దు లేని దేశం?
    ఎ) భూటాన్ బి) మాల్దీవులు
    సి) బంగ్లాదేశ్ డి) అఫ్గానిస్థాన్
14. భారత్‌లో సూర్యాస్తమయం పొందే ప్రాంతం?
    ఎ) రాణ్ ఆఫ్ కచ్ బి) ద్వారకా
    సి) దిహంగ్ లోయ
    డి) పాట్‌కాయ్ కొండలు
15. భారతదేశంలో ప్రాచీన నైసర్గిక స్వరూపం?
    ఎ) హిమాలయాలు
    బి) గంగాసింధూ మైదానం
    సి) ద్వీపకల్ప పీఠభూమి
    డి) తీరమైదానం
16. హిమాచల్ పర్వతశ్రేణి ఎత్తు?
    ఎ) 6,100 మీటర్లు
    బి) 3700-4500 మీటర్లు
    సి) 900-1100 మీటర్లు
    డి) 2400 మీటర్లు
17. భారత్‌లో అత్యంత పొడవైన వ్యవసాయ కాలువ?
    ఎ) జాయ్ కాలువ
    బి) బందర్ కాలువ
    సి) ఇందిరాగాంధీ కాలువ
    డి) పుష్కర్ కాలువ
18. ద్వీపకల్పంలో ఎత్తయిన శిఖరం?
    ఎ) దొడబెట్ట బి) అరోమకొండ
    సి) గురుశిఖర్
    డి) మహేంద్రగిరి కొండలు
19. థార్ ఎడారిలో ప్రవహించే నది?
    ఎ) లూని నది బి) మహీ నది
    సి) సరస్వతి నది డి) చంబల్ నది
20. కింది వాటిని జతపరచండి?
    1) ఎవరెస్ట్ ఎ) 8,848.6 మీటర్లు
    2) అరోమకొండ బి) 1680 మీటర్లు
    3) దొడబెట్ట సి) 2637 మీటర్లు
    4) అనైముడి డి) 2695 మీటర్లు
    ఎ) 1-డి, 2-సి, 3-బి, 4-ఎ
    బి) 1-బి, 2-ఎ, 3-సి, 4-డి
    సి) 1-ఎ, 2-బి, 3-సి, 4-డి
    డి) 1-సి, 2-డి, 3-బి, 4-ఎ
21. లక్షదీవుల విస్తీర్ణం?
    ఎ) 32 కి.మీ. బి) 32 మీటర్లు
    సి) 32 మిలియన్ చ. కి.మీ.
    డి) 32 చ.కి.మీ.
22. భారత్‌లో అతి పెద్ద మంచినీటి సరస్సు?
    ఎ) కొల్లేరు బి) ఊలార్
    సి) సుపీరియర్ డి) బైకాల్
23. 2004లో సంభవించిన సునామీలో ముంపునకు గురైన భారతదేశ ప్రాంతం?
    ఎ) ఇందిరాకాల్
    బి) కిలిక్ ధావన్ పాస్
    సి) ఇందిరా పాయింట్
    డి) కన్యాకుమారి
24. అరేబియాలోని దీవులు?
    ఎ) అండమాన్ దీవి
    బి) నికోబార్ దీవి
    సి) గ్రేట్ నికోబార్ దీవి
    డి) లక్షదీవులు
25. జతపరచండి.
    1) ఒడిశా ఎ) దీన్‌దయాళ్ తీరం
    2) మహారాష్ట్ర బి) కోరమండల్ తీరం
    3) తమిళనాడు సి) కొంకణ్ తీరం
    4) గుజరాత్ డి) ఉత్కల్ తీరం
    ఎ) 1-ఎ, 2-బి, 3-సి, 4-డి
    బి) 1-డి, 2-సి, 3-బి, 4-ఎ
    సి) 1-సి, 2-డి, 3-ఎ, 4-బి
    డి) 1-బి, 2-ఎ, 3-డి, 4-సి

**సమాధానాలు**

| | | | |
|---|---|---|---|
| 1-సి | 2-బి | 3-బి | 4-ఎ |
| 5-డి | 6-సి | 7-బి | 8-సి |
| 9-ఎ | 10-బి | 11-సి | 12-ఎ |
| 13-బి | 14-బి | 15-సి | 16-బి |
| 17-సి | 18-బి | 19-ఎ | 20-సి |
| 21-డి | 22-బి | 23-సి | 24-డి |
| 25-బి | | | |

1. ఒక ప్రదేశం నెలవారీ సగటు అత్యధిక, అత్యల్ప ఉష్ణోగ్రతలు, వర్షపాతాలను సూచించేది?
   ఎ) సిస్మోగ్రాఫ్ బి) ఎడోగ్రాఫ్
   సి) క్లైమోగ్రాఫ్ డి) హైడ్రోగ్రాఫ్
2. శీతోష్ణస్థితిని తెలియచేయడానికి ప్రమాణం?
   ఎ) 3 వారాలు బి) 3 నెలలు
   సి) 30 సంవత్సరాలు డి) పైవన్నీ
3. స్వల్ప, దీర్ఘకాలిక వాతావరణ మార్పులను తెలియజేసేది?
   ఎ) క్లైమేట్, వెదర్
   బి) శీతోష్ణస్థితి, వాతావరణం
   సి) వెదర్, క్లైమేట్
   డి) వెదర్, వాతావరణం
4. దేశంలోని వివిధ ప్రాంతాల్లో ఉష్ణోగ్రత, వర్షపాతాల్లో తేడా ఉందని తెలియపరిచేవి?
   ఎ) వాతావరణం బి) శీతోష్ణస్థితి
   సి) క్లైమోగ్రాఫ్‌లు డి) పైవన్నీ
5. కింది వాటిలో శీతోష్ణస్థితిని ప్రభావితం చేసే అంశం?
   ఎ) అక్షాంశం, ఉపరితల గాలి ప్రసరణ
   బి) భూమికి, నీటికి గల సంబంధం
   సి) భూగోళిక స్వరూపం డి) పైవన్నీ
6. సమశీతోష్ణస్థితి ప్రాంతాలు కింది వేటి మధ్య ఉన్నాయి?
   ఎ) ఉష్ణ- భూమధ్యరేఖ
   బి) శీతల -ధ్రువాల మధ్య
   సి) ఉష్ణ -ధ్రువాల మధ్య
   డి) ఏదీకాదు
7. కింది వాటిలో వేసవి విడిది కేంద్రం కానిది?
   ఎ) సిమ్లా, గుల్మార్గ్
   బి) నైనిటాల్, డార్జిలింగ్
   సి) ఊటీ, కొడైకెనాల్
   డి) బర్మేర్, జైపూర్
8. ట్రేడ్ అనేది ఏ భాషా పదం?
   ఎ) ఇంగ్లిష్ బి) అరబిక్
   సి) ఫ్రెంచ్ డి) జర్మనీ
9. వేసవిలో జెట్ ప్రవాహాల వేగం (గంటకు)?
   ఎ) 184 కి.మీ. బి) 110 కి.మీ
   సి) 284 కి.మీ డి) 210 కి.మీ
10. భారత్‌లో 25 డిగ్రీల ఉత్తర అక్షాంశం వద్ద ఏర్పడే జెట్ ప్రవాహాలు?
    ఎ) ఉత్తర జెట్ ప్రవాహాలు
    బి) దక్షిణ జెట్ ప్రవాహాలు
    సి) పశ్చిమ జెట్ ప్రవాహాలు
    డి) తూర్పు జెట్ ప్రవాహాలు
11. భారత్‌లో అత్యంత చలిగా ఉండే నెల?
    ఎ) జనవరి బి) ఫిబ్రవరి
    సి) నవంబర్ డి) డిసెంబర్
12. భారత్‌లో శీతాకాల సమయం?
    ఎ) నవంబర్-ఫిబ్రవరి
    బి) మార్చి - మే
    సి) జూన్- సెప్టెంబర్
    డి) అక్టోబర్-డిసెంబర్
13. శీతాకాలంలో భారత్‌లో అత్యల్ప ఉష్ణోగ్రతలు నమోదయ్యే ప్రాంతం?
    ఎ) ఉత్తర భారతదేశం
    బి) దక్షిణ భారతదేశం
    సి) పశ్చిమ భారతదేశం
    డి) తూర్పు భారతదేశం
14. మధ్యధరా సముద్రం నుంచి వచ్చే తుఫాను వాయుగుండాలు?
    ఎ) ఉత్తర విక్షోభాలు
    బి) దక్షిణ విక్షోభాలు
    సి) పశ్చిమ విక్షోభాలు
    డి) తూర్పు విక్షోభాలు
15. భారతదేశ ఈశాన్య రాష్ట్రాల్లో శీతాకాలంలో నమోదైన ఉష్ణోగ్రత?
    ఎ) $10^o$ బి) $15^o$
    సి) $20^o$ డి) $25^o$
16. భారత ఉదక మండలంగా ఏ ప్రాంతాన్ని పిలుస్తారు?
    ఎ) నైనిటాల్ బి) సిమ్లా
    సి) రాణిఖేత్ డి) ఊటీ
17. వేసవిలో ఉత్తర భారతదేశంలో వీచే వెచ్చని పవనాలు?
    ఎ) కాలిబంగన్ బి) నార్వెస్టర్స్
    సి) మ్యాంగోషవర్స్ డి) లూ
18. వేసవిలో భారతదేశంలో నమోదైన కనిష్ట ఉష్ణోగ్రత?
    ఎ) $37^o$ సెల్సియస్
    బి) $41^o$- $42^o$ సెల్సియస్
    సి) $20^o$ సెల్సియస్
    డి) $10^o$ సెల్సియస్
19. ఉష్ణప్రాంతంలో సుమారుగా ఏ అక్షాంశాల మధ్య రుతుపవనాలు ఏర్పడతాయి?
    ఎ) $20^o$ ఉత్తర - $20^o$ దక్షిణ
    బి) $10^o$ ఉత్తర - $10^o$ దక్షిణ
    సి) $30^o$ ఉత్తర - $30^o$ దక్షిణ
    డి) $5^o$ ఉత్తర - $5^o$ దక్షిణ
20. భారత్‌లో రుతుపవనాల ఆరంభం?
    ఎ) మే బి) జూన్
    సి) జూలై డి) ఆగస్టు
21. భారత్‌లో అత్యధిక వర్షపాతానికి కారణమైన రుతుపవనాలు?
    ఎ) అరేబియా సముద్రశాఖ
    బి) బంగాళాఖాతం శాఖ
    సి) పురోగామి డి) తిరోగామి
22. ఈశాన్య రుతుపవన కాలం?
    ఎ) జూన్ నుంచి సెప్టెంబర్
    బి) అక్టోబర్ నుంచి డిసెంబర్
    సి) నవంబర్ నుంచి ఫిబ్రవరి
    డి) మార్చి నుంచి మే
23. నైరుతి రుతుపవనాల వల్ల వర్షం పడని భారతదేశ ప్రాంతాలు?
    ఎ) తమిళనాడు బి) రాయలసీమ
    సి) దక్షిణ ఆంధ్ర డి) పైవన్నీ
24. వసంతరుతువు కాలం?
    ఎ) మార్చి -ఏప్రిల్ బి) మే - జూన్
    సి) జూలై - ఆగస్టు
    డి) సెప్టెంబర్ - అక్టోబర్
25. ప్రస్తుతం హరిత గృహవాయువుగా గుర్తించేది?
    ఎ) $CO_2$ బి) మిథేన్
    సి) $O_2$ డి) Nacl
26. వార్సా సమావేశం జరిగిన సంవత్సరం దేశం ఏది?
    ఎ) 2013, హాలెండ్
    బి) 2013, నెదర్లాండ్
    సి) 2013, పోలెండ్
    డి) 2013, డచ్
27. శిలాజ ఇంధనాల్లో ప్రధానమైంది?
    ఎ) బొగ్గుపులుసు వాయువు
    బి) మీథేన్
    సి) $O_2$ డి) బొగ్గు
28. ఐలా పెనుతుఫాను ఎప్పుడు ఏర్పడింది?
    ఎ) 2009 డార్జిలింగ్ ప్రాంతం
    బి) 2009 కోల్‌కతా ప్రాంతం
    సి) 2009 సుందర్‌బన్ ప్రాంతం
    డి) 2009 పశ్చిమ బెంగాల్ ప్రాంతం
29. భారత్‌లో అత్యధిక వర్షపాతం నమోదైన ప్రాంతం?
    ఎ) మాసిన్‌రామ్ బి) చిరపుంజి
    సి) సోహ్రో డి) బర్మేర్
30. సరైన దాన్ని గుర్తించండి?
    1) మాన్‌సూన్ ఎ) 19వ శతాబ్దం
    2) హేమంతం బి) నవంబర్, డిసెంబర్
    3) భూగోళం చాలా వేగంగా వేడెక్కింది సి) ఒక మీటర్ పెరుగుతుంది
    4) సముద్ర మట్టం డి) సెప్టెంబర్, అక్టోబర్
    ఇ) అరబిక్
    ఎ) 1-ఎ, 2-బి, 3-సి, 4-డి
    బి) 1-డి, 2-సి, 3-బి, 4-ఎ
    సి) 1-ఇ, 2-బి, 3-ఎ, 4-సి
    డి) 1-డి, 2-బి, 3-సి, 4-ఎ

**సమాధానాలు**

| | | | |
|---|---|---|---|
| 1-సి | 2-సి | 3-సి | 4-సి |
| 5-డి | 6-సి | 7-డి | 8-డి |
| 9-బి | 10-డి | 11-ఎ | 12-ఎ |
| 13-ఎ | 14-సి | 15-బి | 16-డి |
| 17-డి | 18-సి | 19-ఎ | 20-బి |
| 21-సి | 22-బి | 23-డి | 24-ఎ |
| 25-బి | 26-సి | 27-డి | 28-సి |
| 29-ఎ | 30-సి | | |

ఎస్.కె. మస్తాన్
విషయనిపుణులు
ఏకేఆర్ స్టడీసర్కిల్, వికారాబాద్